## MITS - NSS organized "Mega Financial Literacy Training Program" at Angallu Village on 0502-2017 in association with APSSDC.

A report by Dr. K. V. Raaju Program officer NSS

MITS NSS CELL organized 'Mega Financial Literacy Program on 5-02-2017. In this program all the NSS volunteers went door to door campaign in angallu village. They educated the people on the 'BHHEM APAP". All the villagers trained in online payments. They are explained and trained in payment of electricity bills, cash payments related to government and private. To Build "Digital India" first you should build "Digital villages".

Dr. Hampamma & NSS program officer Dr. K. V. Raaju expressed that villagers learned the training with great enthusiasms. They posed many doubts and engineering students cleared and explained about the apps. This program organized with the initiation and cooperation of APSSDC . In this program ZPTC Dhanalakshi, Vis MPP Rajia, Dr. Sarita participated. The program became great success. In this event 20 NSS Volunteers are participated.






నగదు రహిత లావాదేవీలపై

**ప్రజలకు అవగాహన కల్పించిన మిట్స్ విద్యార్థులు, అధ్యాపకులు**

అవగాహన సదుస్సులో మాట్లాడుతున్న హంపమ్మ

**కురబలకోట ఫిబ్రవరి 5 (ఆఎన్ఎన్)** మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల వారు మెగా ఫైనాన్సియల్ లిటరసీ ట్రైనింగ్ ప్రోగ్రాంను అంగళ్లు గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఇంటికి వెళ్ళి అవగాహన కల్పించారు. మొదట అంగళ్ళులోని ప్రాథమిక పాఠశాలలో ప్రజలకు మిట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హంపమ్మ నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ఇంటింటికి వెళ్ళి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇటీవలే తీసుకొన్న కొన్ని నియమాలను నగర ప్రజలకు వివరించారు. అంతేకాక బీం యాప్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ ద్వారా ప్రతి ఒక్క బిల్లును చెల్లించే పద్ధతిని ప్రజలకు వివరించారు. కరెంటు, పన్నులు, సెల్‌ఫోన్ రీచార్జి, డిష్ బిల్లులు మొదలైన ప్రభుత్వ, ప్రైవేటు చెల్లింపులు ఆన్‌లైన్ ద్వారానే చేయాలని వాటికి సంబంధించిన శిక్షణను ప్రజలకు ఇచ్చి అవగాహన కల్పించారు. డిజిటల్ ఇండియా సాధన కోసం డిజిటల్ విలేజస్ తయారీలో మిట్స్ విద్యార్థులు ప్రతి గ్రామానికి వెళ్ళి నగదు రహిత లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. హంపమ్మ అన్నారు. డాక్టర్ కె. వి.వి. రాజు, ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో ఆసక్తితో తమ విద్యార్థుల ద్వారా ఈ ఆన్‌లైన్ లావాదేవీల గురించి తెలుసుకొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొని ప్రజలు అడిగిన సందేహాలకు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ స్కిల్ డవలప్‌మెంట్ వారి సహకారంతో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరిత, జడ్పీటీసీ ధనలక్ష్మి, వైస్ ఎంపిపి రజియా సుల్తానా, మిట్స్ కళాశాల సిబ్బంది,పిఆర్‌ఓ మారుతీ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మిట్స్ కళాశాల విద్యార్థులు

ఆంధ్రప్రభ Mon, 06 February 2017
epaper.prabhanews.com//c/16636380

# నగదు రహిత లావాదేవీలపై అవగాహన

**కురబలకోట:** మండలంలోని అంగళ్లు సమీపంలో ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా ఫైనాన్షియల్ లిటరిసి ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈకా ర్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు నగదు రహిత లావాదేవీలపై ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల తీసుకున్న కొన్ని నియమాలను నగర ప్రజలకు చెప్పి బీమ్ యాప్‌పై అవగాహన కల్పించి ఆన్‌లైన్ ద్వారా బిల్లులు చెల్లించే పద్ధతిని ప్రజలకు వివరించారు. కరెంట్ పన్నులు, నగదు చెల్లింపులు తదితర ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో ప్రజలుచేసే లావాదేవీలను ఆన్‌లైన్ చెల్లించాలని వాటికి సంబంధించిన శిక్షణను ప్రజలకు అవగాహన కల్పించారు. డిజిటల్ ఇండియా సాధన కోసం డిజిటల్ విలేజ్ తరహాలో మిట్స్ విద్యార్థులు ప్రతి గ్రామానికి వెళ్లి నగదు రహిత లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హంపమ్మ చెప్పారు. డాక్టర్ కేవీవీరాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో ఆసక్తితో విద్యార్థులతో ఆన్‌లైన్ లావాదేవీల గురించి తెలుసుకున్నారని, ఈకార్యక్రమంలో సిల్క్ డెవలప్‌మెంట్ వారి సహకారంతో విద్యార్థులు నిర్వహిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ధనలక్ష్మి, వైస్ఎంపీపీ రజియా, డాక్టర్ సరిత, మిట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నగదు రహిత లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మిట్స్ విద్యార్థులు

ఆంధ్రజ్యోతి Mon, 06 February 2017
epaper.andhrajyothy.com//c/16636243

Madanapalle Institute of Technology and Science, Madanapalle organized Mega financial literacy training program as a part of this program student and faculty of MITS brought out awareness on cashless transaction. They explained about how to pay bills using BHIM app. They trained the public on paying current bills and other utility bills for the governtment and private organization through online transaction. As a part of Digital India pogram the students of MITS visited every village, said the vice principal Dr.G.Hampamma. Dr.Raju informed that this program was conducted with the support of skill development center.
NSS program officer Dr.Raju, ZPTC Dhanalakshmi, YSMPT Rajia, Dr.Saritha and faculty of MITS took part in this program.




Our NSS Team in action delivering awareness